# సమాధి

★

రచన : ''శ్రీ రాజ''

(గత సంచిక తరువాయి)

అందుకే అట్నుంచి, ఆవేళ నేను గేటు ఎక్కి ఇవతలివైపున గెంతుదామనుకున్నాను మొదటిసారిగా. కొంచెం ప్రయత్నం తర్వాత కష్టమనిపించింది. అయినా ప్రయత్నించేను కాబట్టి విడువలేదు. మళ్ళీ ఎప్పుడూ అబద్ధం చెప్పవద్దు అనేది. అలా చెప్పి ''హరిశ్చంద్రుడి కథను'' ఇది చాల తప్పు. ఇలా ఉండకూడదు. ఇంత పెద్ద పెద్ద ఆపదలువచ్చినప్పుడు అబద్ధాలు ఆడకతప్పదు. అటువంటప్పుడు మనల్ని మనం కాపాడుకోవడమే పాపమనేది. ఇలా ఎన్నెన్నోనీతులు చెప్పేది. అందుకనే నేనెప్పుడూ అబద్ధమాడలేదు అని అన్నాడు. తరువాత కొద్దిసేపు మౌనంగా ఉండి లేచాను.

ఇదంతా అలకించి, ఆలోచిస్తూ ఆ రోజుకు అక్కడ సెలవుతీసుకొని ఇంటికి బయలుదేరాను కాని మస్తిష్కమంతా వివిధరకాలైన భావాలతోనిండిపోయింది. ఆహా ఏమీ వీరి ప్రేమ. ఒక మూస్లిము యువతికి, ఒక హైందవబాలునికి ఏమి అనురాగబంధము. అవును. వారు భారతీయులు, అని ఎంతో పట్టరాని ఆనందంతో జీవితంలో క్రొత్త పాఠం నేర్చుకున్నానన్నట్టు పొంగిపోయాను. ఆ ఆనందంతో అతడు చెప్పిన నీతులకు, పాఠాలకుగాను ఆ కుర్రవాడి ఋణం తీర్చుకోవడానికి, వేగంగా ఆ కుర్రవాడు కోలుకోవడానికి నా జీవితంలో ఎంతో ఖర్చు పెడదామనుకున్నాను. తరువాత ఆ కుర్రవాడికి కొంత డబ్బు ఖర్చుపెట్టి, ఏదో ఒక చిన్నజాబ్ చూసి, ఆ హిందూముస్లిముల ప్రేమానురాగాల్లో తనూ వాటిని పంచుకుందామనుకున్నాను నా కిష్టయను హృదయంతో. ఈ ఆలోచనరాగానే మరింత పొంగిపోతూ నిజంగా ఆ మూడు మతాల కలయిక జరిగే తరుణంకన్న ఆ భారతమాతకంటే, ఆ అల్లా కంటె ఆ శివుడికంటే, ఏసుకంటే ఎవరికన్నా కానలసిందే ముంది? ఈ విధమైన ఆలోచనలతో ఆ వేళ ప్రశాంతంగా నిద్రపోయాను.

ఆ మరునాడు ఆసుపత్రికి ఒక సజ్జలో కొన్ని పళ్ళు, ఒక రొట్టె, ఒక ప్లాస్కునిండా పాలు తీసుకెళ్ళాను ఆతృతగా. తీరా అక్కడ నాకు నిరాశగా ఆ కుర్రాణ్ణి ఐస్ బాక్సులో చూపించారు. అంతే, వెంటనే నాకు మతిపోయింది. కళ్ళు తిరిగినట్లనిపించాయ్. ఇంకక్కడ నిలబడలేక పడిపోతానేంటో అనిపించింది. మళ్ళా నా కెప్పుడు తెలివి వచ్చిం

---

పోతారు. కొంతమంది మరువలేరు. ఆ శిల్పం దిగువ చిన్న బోర్డు 'డోన్ట్ టచ్ మి' అని వుంటుంది. అయినా కొంతమంది కుతూహలాన్ని ఆపుకోలేక అప్యాయంగా మెచ్చుకోలుగా స్పర్శిస్తారు అటువంటప్పుడు ఆ శిల్పానికే భావం కలుగుతుంది?

''అలాగే నాకూ ఆ భావమే, అతనికి ఆ దృష్టే. ''ఓహో? ఏం భావం. ఏం దృష్టి! ఆ భావం ఆ దృష్టి ఆప్రేమ వున్నప్పుడు పెళ్ళి చేసుకోవచ్చుగా?...వ్యంగ్యంగా అన్నాడు. హరిహరీ! ప్రేమ పవిత్రమైంది. పెళ్ళి బాంధవ్యం ముడివేసేది. ప్రేమవేరు, పెళ్ళివేరు. ప్రేమను పెళ్ళికి ముడిపెట్టకూడదు. అలా అయితే ఆ ప్రేమ శాపమై జీవితాలను బలిగొంటుంది. ప్రేమగొప్ప మహత్తరవరం. దాని విలువ తెలిసినవారెవరూ తేలిగ్గా మాట్లాడరు, కించపరచరు. ప్రేమ దొరకటమే ఒక వరం. దొరికిన వరాన్ని ఆరాధించి పూజించాలి. స్వార్థం కోసం వుపయోగించకూడదు.

(సశేషం)

LPC



ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

# - జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువుగా అతిప్రెషర్‌లో సాదారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్లులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

: వివరములకు :

Grams : " NAIDUBROS " Phone : Office : 22409 Works ; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

దంటే నా చేతిలోని సజ్జక్రిందను పడిపోయి ఆ పళ్ళన్నీ తట్టి లేపినట్లుగా నా మీదపడ్డ తరువాత, అనిత చచ్చిపోయాడుగాని ఆ కాష్టం నా గుండెలమీదే కాల్తున్నట్టుగా అనిపించింది. అనితకు మనశ్శాంతిగా ఉండటంకోసమని నేను కూడా అతడు చెప్పినవన్నీ పాటిద్దా మనుకున్నాను. కాని అదెలా సాధ్యం ? పుట్టింది మొదలు భేదం ఎరుగకుండా ఒకేబాటలో నడచినవాడతడు. 20 ఏళ్ళువరకూ లౌక్య పర జీవితంలో గడపి, దానికే అలవాలటయిపోయి ఇప్పుడిప్పుడు ఇంకా పాటిద్దామనుకున్న వాణ్ణి నేను. ఎలా కుదురుతుంది అసాధ్యం. నరమాంసం తిన్న పులి తిన్నగా ఊరుకుంటుందా? అలాగే జీవితంకూడా ఏలోటు కనపడ్డా అదేదారి చూపిస్తుంది. అనుకొని పాటించలేను అని నిర్ధారణ చేసుకున్నాను.

ఆ రకంగా వివిధరకాలుగా ఆలోచించుకుంటూ వచ్చేస్తుంటే అనిత చనిపోతూ చనిపోతూ తన్నుకూడా వాళ్ళ సూఫియా అక్క సమాధి దగ్గరే, ఆ ప్రక్కనే సమాధి చెయ్యమన్నట్టుగా చెప్పాడని అక్కడున్న ఒకనర్సు చెప్పింది. వెంటనే ఆ పని నేనే జరిపించాను. అవుననట్టు ఆరోజుకూడా శుక్రవారమే అప్పట్నుండే ప్రతి శుక్రవారమూ నేను గులాబీలు, మల్లెలు తీసుకెళ్ళి ఆరెండు సమాధుల దగ్గర పెడుతున్నాను. నేను కూడా చనిపోయిన తరువాత నన్నుకూడ అక్కడే సమాధి చెయ్యమని చెప్తామని నిశ్చయించుకుంటూ, సాధ్యమైనంత వరకూ అనితను అనుసరిద్దామనుకున్నాను.

ఈ విధంగా జరిగిన కథంతా నాకొక కలలా అనిపిస్తూ ఉంటుంది ఇప్పటికీ! ఏమిటో ఆ కథ జ్ఞాపకం వచ్చినప్పుడల్లా నామొహం కందగడ్డ అయిపోతుంది. ఎందుచేతంటే అనిల్ సూఫియాలా సమాధిలోకి వెళ్ళిపోయినట్టే వాళ్ళ మధ్యఉన్న ప్రేమకూడా సమాధి అయిపోయిందని. మరలా దాన్ని నేనుకూడా పొందుతానా? అని పొందేలోపలే అది జరిగిపోయిందని.

(సంపూర్ణం)